క్లుప్తంగా

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

దుగ్గిరాల: రైలుపేట పసుపు యార్డు సమీపంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారికి సహస్ర నామార్చన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తాడికొండ: రాజధాని ఇక్కడే అని ఆమోద ముద్ర వేయించుకోలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఏఆర్ఎస్ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు అన్నారు. రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను నిరసిస్తూ ఆయన చేస్తున్న రిలే దీక్షలు ఆదివారంతో 91వ రోజుకు చేరాయి. ఆయన మాట్లాడుతూ భూములిచ్చి 12 ఏళ్లు దాటినా రైతులకు ఒక్క ప్లాటు కూడా అభివృద్ధి చేసి ఇచ్చిన దాఖలాలే లేకపోవడం దుర్మార్గమన్నారు. అమరావతి పేరుతో రాజకీయ డ్రామాలు ఆడుతున్న అన్ని పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళతామన్నారు.

'100'పై అవగాహన అవసరం

ఫిరంగిపురం: వేములూరిపాడులో ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు ఆదివారం 100, 112 కాల్ నంబర్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీఐ శివరామకృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారు 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసినట్లయితే తక్షణం పోలీసుల నుంచి సాయం అందుతుందన్నారు. ప్రజలు అవగాహన పెంచుకుని పోలీసుల నుంచి రక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిలో కంట్రోల్ రూం

తాడేపల్లి రూరల్: భారీ వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడేపల్లి తహసీల్దార్ సీతారామయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే కృష్ణానదిలో 6.5 లక్షల క్యూసెక్కుల నీరు చేరుకుందని, లోతట్టు ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇది 24 గంటలూ పనిచేస్తుందని, సోమ, మంగళ, బుధ వారాల్లో కంట్రోల్ రూమ్‌లో వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏదైనా అవసరమైతే 87903 96195 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కార్మికులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి



తాడేపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. ఆదివారం బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు నారా లోకేష్ హామీ ఇచ్చారని దాన్ని నెరవేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నవనీతం, సూర్యప్రకాష్, ఖాసిం, ఆదినారాయణ, దాన్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాదాల గాయాల చికిత్సపై అవగాహన

తెనాలిరూరల్: ఇండియన్ పోడియాట్రి అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెనాలి బోస్‌రోడ్డులోని ఐఎంఏ కార్యాలయలలో కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులలో వచ్చే కాళ్ల పుండ్లు, పాదాల గాయాలు వాటి చికిత్స, ఆధునిక శస్త్ర చికిత్సల గురించి వైద్య నిపుణులు వివరించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ కె. అనిల్ కుమార్, డాక్టర్ జి. మధుప్రభాకర్, ఐపీఏ కార్యదర్శి డాక్టర్ మనోహర్నా గన్నెన, డాక్టర్ చందు సాంబశివుడు, డాక్టర్ పావని ప్రియాంక, డాక్టర్ ఉదయ్ చందు, డాక్టర్‌శ్రీ హర్ష, డాక్టర్ కొమ్మినేని జగదీష్, గోగినేని రమేష్, డాక్టర్ గంటా నరసింహారావు, డాక్టర్ శేషగిరి రావు, డాక్టర్ జేవీ సుబ్బారావు, డాక్టర్ మస్తానమ్మ, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ ఎంపీ సత్యనారాయణ, డాక్టర్ నీలిమ, డాక్టర్ గుత్తి ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

చెరుకుపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిచటం అభినందనీయమని నియోజకవర్గ టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని గుళ్ళపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శివప్రసాద్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి మండలం నలుమూలల నుంచి వచ్చిన 200 మందికి యజ్ఞ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బెల్లంకొండ శ్రీకాంత్, డాక్టర్ మాధవి, డాక్టర్ పవన్ కుమార్‌లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగు సూచనలు అందించారు.

కార్యకర్తల రక్షణకు డిజిటల్ బుక్

- వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు
- డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ



డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న డీవీఆర్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తదితరులు

మంగళగిరి: టీడీపీ ప్రభుత్వ తీరుతో జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ బుక్‌ను కార్యకర్తలు వినియోగించుకోవాలని ఆ పార్టీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పిలుపునిచ్చారు. ఆత్మకూరు సమీపంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. వేమారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు తప్పుడు కేసులకు భయపడొద్దని పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలపై జరుగుతున్న దాడులను డిజిటల్ బుక్‌లో భద్రపరచి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం అధికారులు ఎక్కడున్నా వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తొలి సారిగా కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసును కోర్టు సీబీఐకి అప్పగించడం హర్షణీయమన్నారు. అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ చెప్పిన మాటలను సినీ నటుడు చిరంజీవి ఖండించడం సంతోషకరమన్నారు.

కాపు సామాజికవర్గం ఆవేదన

బాలకృష్ణ మాటలను పవన్ కల్యాణ్.. ఖండించకపోవడంతో కాపు సామాజికవర్గం ఆవేదన చెందుతోందని చెప్పారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి వారిలో మనోధైర్యాన్ని నింపేందుకే డిజిటల్ బుక్ ప్రారంభించారన్నారు. మంగళగిరి మండల అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ, మండల అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాలస్వామి రెడ్డి, అమరా నాగయ్య, దుగ్గిరాల తాడిబోయిన శివగోపయ్య, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు చిలువూరి సిలోమినా, మాజీ ఎంపీపీ, జిల్లా అధ్యక్షురాలు పచ్చల రత్నకుమారి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదామ్, జిల్లా ప్రధానకార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఊట్ల పాలశ్రీనివాసరావు, నియోజకవర్గ ఇంటెలెక్చువల్ విభాగ అధ్యక్షుడు జంగా నాగిరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు దరశి రమేష్‌బాబు, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు చిట్టిమళ్ళ సుబ్బారావు, నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షుడు రత్నాకరం శ్రీనివాసరాజు , జిల్లా యాక్టివిటీ కార్యదర్శి చింకా గంగాధరరావు, ప్రచార నియోజకవర్గ విభాగం అధ్యక్షుడు తిరుమలశెట్టి సురేంద్ర, మంగళగిరి మండల కార్యదర్శి మందా విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు న్యాయం చేయడానికే..

- తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు(డైమండ్)
- మితిమీరి ప్రవర్తించిన ప్రతి ఒక్కరికీ జగనన్న 2.0లో సరైన సమాధానం ఇస్తాం



నాయకులు, కార్యకర్తలతో కలిసి క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్)

తాడికొండ: టీడీపీ శ్రేణుల దాడులతో ఇబ్బందులకు గురై అన్యాయం జరిగిన కార్యకర్తలకు తగిన న్యాయం చేసేందుకే జగనన్న డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేశారని, మిడిసిపడిన ప్రతి ఒక్కరికీ జగనన్న 2.0లో సరైన సమాధానం ఇస్తామని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు(డైమండ్) అన్నారు. ఆదివారం గుంటూరు మల్లికార్జునపేటలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కూటమి హయాంలో ఇబ్బందులు పడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని, చంద్రబాబు, ఆయన తనయుడు రెడ్‌బుక్ పేరుతో ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వ్యవస్థలను నాశనం చేస్తున్న బాబు, లోకేష్

ప్రజలకు మంచి చేయాలి కానీ చెడు చేయడమే ధ్యేయంగా పెట్టుకున్న బాబు, లోకేష్‌లు పోలీసులను అడ్డుపెట్టి అక్రమ కేసులతో వ్యవస్థలను నాశనం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నొక్కుతూ అక్రమ అరెస్టులు చేసి చిత్రహింసలు పెడుతూ భయభ్రాంతులకు గురిచేయడంపై ఇటీవల హైకోర్టు హెచ్చరించిందన్నారు. తీరు మార్చుకోపోతే కూటమికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గొంతు విప్పిన వారిపై తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు వాంగ్మూలాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, తాళ్ళూరి వంశీ, వంగా పోలారెడ్డి, మైనేని నాగమల్లేశ్వరరావు తాడికొండ అనుబంధ విభాగాల అధ్యక్షులు నల్లిబోయిన శ్రీనివాసరావు, బొంతా శ్రీకాంత్, గుంటి రఘువరన్, షేక్ అజీస్, దమ్మాటి మోహనరావు, షేక్ బాబావలి, మేడికొండూరు మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు షేక్ అబ్బాస్, షేక్ జానీ, మిరియాల శివరామకృష్ణ, ఫిరంగిపురం మండల అనుబంధ విభాగాల నాయకులు ఉడుముల పిచ్చిరెడ్డి, సయ్యద్ సైదు సాహెబ్, బోయినపల్లి సాల్మన్, యెండ్రెడ్డి హేమలతారెడ్డి, పచ్చల బిక్షాలు, దొడ్డా సర్వేశ్వర రెడ్డి, అమానుల్లా, మస్తాన్ బీ, పెరికల చిన్న, తుళ్లూరు మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు కొప్పుల శేషగిరి రావు, ఆరేపల్లి జోజి, కోలేటి అనీల్, బేతపూడి రాజేంద్ర, దానం వినోద్, బెజ్జం రాంబాబు, కొయ్యగూర వినోద్, ఐనవోలు సుధీర్, యశ్వంత్, కంచర్ల రాజు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

జయ శుభకారిణి... విజయరూపిణి



కనకదుర్గ ఆలయంలో కాత్యాయనీదేవిగా అమ్మవారు



కాళీమాత ఆలయంలో మహాచండీదేవిగా



ఉండవల్లిలో శ్రీ మహాచండీ అలంకారంలో అమ్మవారు



విజయకీలాద్రిపై ధాన్యలక్ష్మీదేవి

మంగళగిరి టౌన్/మంగళగిరి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నయన మనోహరంగా, అత్యంత వైభవంగా సాగుతున్నాయి. దేదీప్యమానంగా వెలిగిపోతున్న అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు అభయమివ్వాలని ప్రణమిల్లుతున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయాలన్నీ అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. మంగళగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం రాజ్యలక్ష్మి అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ సునీల్‌కుమార్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- పాత మంగళగిరి దుర్గ నగర్ బైపాస్ వెంట ఉన్న శ్రీ కనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు ఆదివారం కాత్యాయనీదేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. నిర్వాహకులు ఇంటూరి దుర్గాప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.
- మంగళగిరి పట్టణ పరిధిలోని గౌతమ బుద్ధ రోడ్ రాజీవ్ గృహకల్ప రోడ్డు వెంట ఉన్న శ్రీ కాళీమాత ఆలయంలో అమ్మవారు శ్రీ మహాచండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.
- మంగళగిరి గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఈఓ గోపి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తాడేపల్లి రూరల్: సీతానగరం విజయకీలాద్రిపై ఆదివారం ధాన్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

తాడేపల్లిలో..

తాడేపల్లి రూరల్: దసరా ఉత్సవాల్లో ఏడో రోజు తాడేపల్లి పట్టణ పరిధిలోని శ్రీ గంగా బాల త్రిపుర సుందరీదేవి శ్రీ రాజరాజేశ్వరి సమేత త్రిపుర తాండేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారిని మహాచండీదేవిగా అలంకరించారు.

- ఉండవల్లి రెడ్ల రామమందిరంలో మహాచండిగా దర్శనమిచ్చారు. ఉండవల్లి ఆంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో లక్ష్మీదేవి గుడి వద్ద నుంచి మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు.

దుగ్గిరాల: కంఠంరాజుకొండూరులోని శ్రీ మహంకాళీ ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు.

తాడికొండ: తాడికొండ స్వరాజ్యనగర్‌లోని అమ్మవారిని మహాలక్ష్మీ దేవిగా అలంకరించారు. తాడికొండ సీఐ కె వాసు ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులకు భారీగా అన్నదానం చేశారు.



స్వరాజ్యనగర్‌లో అన్నదానం



సారెతో మహిళలు



కాళీమాత ఆలయంలో కుంకుమార్చన

సమష్టిగా పార్టీ మరింత బలోపేతం

బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డీవీఆర్



'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న డీవీఆర్, నాయకులు

మంగళగిరి టౌన్: సమష్టిగా పనిచేసి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేద్దామని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) పిలుపునిచ్చారు. మంగళగిరి నగర పరిధిలోని 14వ వార్డులో ఆదివారం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీఆర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ పోరాడుతోందన్నారు. ఏడాది కాలంలో ప్రతి కుటుంబం ఎంత నష్టపోయిందీ ఇంటింటికీ వెళ్లి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. సూపర్‌సిక్స్ హామీల పేరుతో ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఎద్దేవా చేశారు. మండలం, గ్రామ స్థాయి వరకు చంద్రబాబు చేసిన మోసాలను ఎండగట్టాలని, అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిన వ్యక్తి బాబేనని విమర్శించారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో కేసులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. పార్టీకి పూర్వవైభవం రావడానికి కష్టపడి పనిచేయాలన్నారు. భవిష్యత్తు మనదేనని కలసికట్టుగా ముందుకు కదులుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కార్యకర్తల భరోసా కోసమే పార్టీ డిజిటల్ బుక్ తీసుకువచ్చిందని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వైఎస్సార్‌సీపీ నాయకులపై హత్యలు, దాడులతో పాటు అక్రమ కేసులు పెడుతున్నారని, అన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలియజేశారు. రెడ్‌బుక్‌కు దీటుగా డిజిటల్ బుక్ పనిచేస్తుందన్నారు.

ప్రజలకు మంచి పాలన అందిస్తాం

అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మంచి పాలన అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు మాతంగి బాబు, పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు సంకె సునీత, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు ఊట్ల పాలశ్రీనివాసరావు, నాయకులు ఎస్‌కే బాబు, మాదాల గోపి, సయ్యద్ గౌస్, ఎం. నాగేశ్వరరావు, వెనిగళ్ల నాగేశ్వరరావు, జొన్నాదుల సుధీర్, నందం ఆనంద్, రాప్రోలు దుర్గారావు, కటకం వెంకటేశ్వరరావు, నాదెళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వరదనీటిలో పంట పొలాలు



పల్లంగా ఉన్న పొలాల్లోకి చేరుతున్న వరద నీరు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్, మంగళగిరి రూరల్, దుగ్గిరాల మండలాల్లో కృష్ణానదీ తీరంలో కరకట్ట లోపల పంటపొలాలు ఆదివారం వచ్చిన వరదనీటికి నీట మునిగాయి. కృష్ణానది తీర ప్రాంతంలో ఉన్న పంటపొలాలు అధిక వర్షాల కారణంగా ఒకసారి పంట దెబ్బతినగా రైతులు తిరిగి మళ్ల పంటలను ఏర్పాటు చేసినట్లు రైతులు తెలిపారు. కృష్ణానది ఎగువ ప్రాంతంలో అధిక వర్షాలు కురియడంతో ప్రకాశం బ్యారేజీ వద్దకు 6 లక్షలకు పైగా వరద నీరు వచ్చి చేరడంతో 70 గేట్లను ఎత్తి వరద నీటిని కిందకు వదులుతున్నారు. గుండిమెడ శివారులోను, చిర్రావూరు, రామచంద్రాపురం, గొడవర్రు తదితర ప్రాంతాల్లో లోతట్టులో ఉన్న పంట పొలాలతో పాటు లంక భూములు పూర్తిగా నీటిలో మునిగాయి. ఆయా ప్రాంతాల్లో పసుపు, కంద, చేమ, బెండ, వంగ, దొండలతో పాటు క్యాలీ ఫ్లవర్, ఇతర పంటలను పండిస్తున్నారు. ప్రస్తుతం వచ్చిన వరదకు పంటపొలాల్లో మొక్కలు 70 శాతం నీట మునిగిపోయాయని, వరద ఉధృతి పెరిగితే పంట పూర్తిగా నీట మునిగి నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు నియోజకవర్గ వ్యాప్తంగా 150 ఎకరాల వరకు మునిగి ఉండవచ్చని అంచనా.

జాషువా రచనలతో సమాజంలో చైతన్యం



గుర్రం జాషువాకు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

మంగళగిరి: గుర్రం జాషువా కవిత్వం సమాజంలో చైతన్యం తెచ్చిందని వైఎస్సార్ సీపీ నేతలు అన్నారు. జాషువా జయంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ సెంటర్‌లో సచివాలయం వద్ద జాషువా విగ్రహానికి ఆ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, పూలే, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదామ్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు దరశి రమేష్, మున్సిపల్ విభాగ అధ్యక్షుడు చిట్టిమల్ల సుబ్బు, ప్రచార విభాగం అధ్యక్షుడు తిరుమలశెట్టి సురేంద్ర, పార్టీ మండల కార్యదర్శి మందా విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి: అణిచివేతకు వ్యతిరేకంగా కలం పట్టిన విప్లవ కవి గుర్రం జాషువా అని సీపీఐ నాయకులు కొనియాడారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయం వేములపల్లి శ్రీ కృష్ణ భవన్‌లో ఆదివారం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతలు చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్‌బాబు, కవి గోలి మధు, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో

దుగ్గిరాల: తన రచల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని తెచ్చారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జెట్టి బాల రాజు అన్నారు. ఆదివారం దుగ్గిరాల మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సమీపంలోని జాషువా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్.యోగేశ్వరరావు, మండల కార్యదర్శి జి.శ్రీనివాసరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

- జాషువా స్మారక కళాపరిషత్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టరు పెద్దేటి యోహోను ఆదివారం దుగ్గిరాల మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ సమీపంలోని జాషువా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పరిషత్ గౌరవ సలహాదారుడు షేక్ సుభాని, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో..

తాడేపల్లి రూరల్: రచయిత, సాహితీకారుడు, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలను తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సీపీఎం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గుండిమెడలో సీపీఎం తాడేపల్లి మండల సీనియర్ నేత దొంతిరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో జాషువా 130వ జయంతి వేడుకలను మండల కార్యదర్శి పల్లెకృష్ణ అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమంలో శాఖా కార్యదర్శి నాగపోగు విజయరాజు, సంసోను, బాబూరావు పాల్గొన్నారు.

- జాషువా సేవాసమితి కార్యాలయంలో గుర్రం జాషువా సేవా సమితి అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి డైరెక్టర్ పెరికే బాబు, సభ్యులు శ్రీరాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అక్షరమే ఆయుధంగా..

సమానత్వం కోసం కవిత్వాన్ని ఆయుధంగా మార్చిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని సామాజిక పరివర్తన కేంద్రం ప్రధాన కార్యదర్శి ఉన్నం వినయ్‌కుమార్ కొనియాడారు. ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ముగ్గురోడ్డులోని పట్టణ కార్యాలయంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి వై.బర్నబాస్ అధ్యక్షతన జాషువా జయంతి చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జొన్నకూటి నవీన్‌ప్రకాష్, నాయకులు దర్శన విజయబాబు, న్యాయవాది సంపర శ్రీనివాసరావు, ప్రజారోగ్య వేదిక నాయకులు రామావతారం, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి గాదె సుబ్బారెడ్డి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి పాల్గొన్నారు.



జాషువా జయంతి సభలో మాట్లాడుతున్న వినయ్ కుమార్



జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



నివాళులర్పిస్తున్న గుర్రం జాషువా సేవా సమితి సభ్యులు

వేద పారాయణం ఎంతో పవిత్రం



వేదపారాయణం చేస్తున్న పండితులు

తెనాలి: వేద పారాయణం అనేది హిందూ సంప్రదాయంలో ఎంతో పవిత్రమైనదని, అది ఒక ధార్మిక ఆచార బంధమైనదని, తద్వారా ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందని టీటీడీ ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మశ్రీ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని చెప్పారు. శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాజరుపేటలోని వేదిక బ్రాహ్మణ సేవాసమాఖ్య భవనంలో బ్రహ్మశ్రీ సామవేదం సత్యనారాయణ ఆధ్వర్యంలో వేద పారాయణం నిర్వహించారు. ఘనాపాటి విష్ణుభట్ల ఆంజనేయ చైనులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి శివసుబ్రహ్మణ్య అవధాని మాట్లాడుతూ వేద పారాయణం ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు వేదిక బ్రాహ్మణ సేవాసమాఖ్య కృషిని ఆయన అభినందించారు. సత్యనారాయణ మాట్లాడుతూ వేదపారాయణను గురువు మార్గదర్శకంలో చేస్తే గొప్ప ఫలితాలు లభిస్తాయన్నారు. మొత్తం 50మంది వేద పండితులు వేద పారాయణం చేశారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణమూర్తి పర్యవేక్షణలో పండితులను సన్మానించారు. సమాఖ్య ప్రతినిధులు కుందేటి సుబ్రహ్మణ్యం, తిరుమలరావు, కామేశ్వరరావు, నారాయణం వేణుగోపాల్, అనిల్ కుమార్, మేదూరి శ్రీనివాసమూర్తి, ఆంజనేయులు, పానుగుపాటి వెంకటేశ్వర్లు, టి.నాగసుబ్రహ్మణ్యం, తాడేపల్లి శివకుమార్ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

తెనాలిరూరల్: మండలంలోని అంగలకుదురు గ్రామంలో పేదలకు నిత్యావరాలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన విన్సెంట్ డి పాల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమాన్ని చేపట్టారు. నిత్యావసరాలను అందజేసి అన్నదానం చేశారు. ఫాదర్ ఇమ్మానియేల్, రాజమోహన్, పి.బాల్స్వామి, సిరిపురం బాలస్వామి, ఎన్. రవిబాబు పాల్గొన్నారు.